# BELIEVERS EASTERN CHURCH

Office of the Metropolitan, Synod Secretariat, St.Thomas Community, Thiruvalla, Kerala, India.

## మన గౌరవనీయులైన మెట్రోపాలిటన్ గారి క్రిస్మస్ సందేశము

డిసెంబర్ 2024

ఒకే సత్యదేవుడైన ☩తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ దేవునికి మహిమ ఘనతలు ఇప్పుడు ఎల్లప్పుడూ యుగయుగములకు కలుగును గాక ఆమెన్.

మంచిది, నేను ప్రారంభించడానికి ముందు, క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పాలి. మనకు మరల క్రిస్మస్ ను జరుపుకుంటున్నాము. ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల వస్తుంది మరియు సర్వలోకము క్రిస్మస్ జరుపుకోవడానికి సిద్ధమవుతుంది. అయితే నేను ఈ కొద్ది రోజులుగా ఆలోచిస్తున్నాను అసలు క్రిస్మస్ అంటే ఏమిటి? మనము ఎవరిని గురించి క్రిస్మస్ జరుపుకుంటున్నాము? మనము ఏలా జరుపుకుంటున్నాము? మరియు మనము ఎందుకు జరుపుకుంటాము?
మనము నిజానికి ఒక బిడ్డ పుట్టినప్పుడు,ఆ బిడ్డ పుడితే అక్కడే తన జన్మ దినమును జరుపుకుంటాము. కాని ఈ బాలును గురించి సర్వ లోకము మాట్లాడుకోవడం మరియు సంబరాలు చేసుకోవడం ఏమిటి? ఇది సమస్త విషయమునకు ప్రధాన అంశముగా వున్నది.

సరే, మనమందరము యేసు, ఇమ్మానుయెలు, మనతో వుండె దేవుడు, విమోచకుడు, అద్భుతమైన కుమారుడని చెప్పగలము. తరువాత మనము తాను పరుండిన తొట్టెను గూర్చి, యోసెపును గూర్చి, మరియు తల్లియైన మరియను గురించి జ్ఞానులను గూర్చి ఆకాశంలో వెలసిన నక్షత్రంను గూర్చి మరియు దూతలు పాడిన గానములను గురించి మాట్లాడుతుంటాము అయితే ఇలాంటివి యింకను అనెకమైనవి యిక్కడ వుంటుంన్నాయి. అయితే అక్కడ పడుకున్నది కేవలం ఒక సాధారణ శిశువు మాత్రమేనా అని ఆలోచించండి.

కాబట్టి 2000 వెల సంవత్సరాల క్రితం జరిగిన ఒక సంఘటన గురించి మనము ఈరోజు తీసుకువెళ్ళే సందేశం ఏమని మీరు అనుకుంటున్నారు? దేవుడు మానవుని రూపంలో దిగి వచ్చాడు శిశువు రూపంలో, రక్షకుడిగా, విమోచకునిగా అవతరించాడు. అయితె మనము ఈ వెడుకను జరుపుకోనుచుండగా దెవుడు మనము ఎలా ఆలోచించాలని అనుకుంటున్నాడు అనగా, ఆ పసిబాలుని, యొక్క సుగుణాలను, మరియు లక్షణాలను పరిశీలించడం తెలుసుకోని అ రీతిగా చెయాలని కోరుకుంటుంన్నాడు. సుగుణాలులో కొన్ని ఏమిటి అనగా? వినయము, విశ్వాసము, నమ్మకము, స్వచ్ఛమైన మనస్తత్వము, కష్టమైన మంచి చేయడానికి ఇష్టపడుట మరియు దీనత్వమును కలిగి ఉండుటైయున్నది. మన ప్రభువైన యేసు స్వయంగా, తన ప్రయాణంలో, బోధిస్తూ, స్వస్థపరుస్తూ మరియు అలాంటి మంచి పనులన్నీయు చేస్తూ, "మీరు పరలోకములో ప్రవేశించుటకు ఈ పిల్లలలో ఒకరిలా మార్పు చెంది దెవుని వైపు తిరుగుడి అని బోధించాడు.

కావున, ఈ సీజన్‌లో మనం ఎన్నో పాటలు, కేరింతలు, మెరుస్తున్న లైట్లు మరియు ప్రకాశవంతమైన చర్చి భవనాలు మరియు గృహాలు, బహుమతులు ఇవ్వడం మరియు కేక్‌లు కట్ చేయడం వంటి వాటితో జరుపుకుంటున్నప్పుడు, ప్రభువైన యేసు కలిగి వున్న ఈ

ఇప్పుడు మన ప్రపంచాన్ని, మన సమాజాన్ని చూడండి. మనము నలిగిన గృహాలను, చెదిరిన కుటుంబాలను కనుగొంటాము. ఇవి ఎందుకు ఇలా జరుగుతున్నాయి? ఎందుకనగా వారి మధ్య ప్రేమ లేదు, దయ లేదు. కనికరం లేదు. క్షమాపణ లేదు. వారందరు ఒకే ఇంటిలో జీవిస్తూ జీవనమును కొనసాగిస్తున్నప్పటికిని వారిలో కోపం, పగలు తప్పు, సామరస్యం లేదు, ఐక్యత లేదు. మనలో ఈ లాంటి చెడు కార్యములు వుండనె వుండరాదు. ఇవి మన దెవునికి వున్న గుణాలు కానె కావు.

మనము పెద్ద సంఖ్యలో చాలా మందితో కూడి, చాలా అందంగా, ఆనందముగా మరియు సంతోసముగా కనిపిస్తాము, మంచి దుస్తులు ధరించి మరియు అన్ని రకాల పనులను చాలా చక్కగా మరియు వృత్తిపరంగా చెస్తున్నప్పటికిని, మనము ఒంటరిగా వున్నట్టులు అనిపించటము లెడా, ప్రేమించబడని, క్షమించబడని, ఒంటరి తనము చెదిరిన కుటుంబం? తల్లితండ్రులు, తండ్రులు, తల్లులు, సోదరీమణులు, సోదరులు ప్రేమించడం మరియు కలిసి ఉండలెకపోవుచున్నాము. అయితె మనము ఈ బాలుని గూర్చిన వెడుకను జరుపుకునేటప్పుడు మనము ఆ బాలుడు కలిగి వున్న సుగుణాలను మనము తప్పక కలిగి ఉండాలని దేవుడు మనకు తెలియజేస్తున్నాడు, తద్వారా మనము మరింత ప్రేమను, మరింత ఆనందాన్ని ఇవ్వగలము, మరింత శాంతిని, క్షమాపణను, కరుణను, దయను కలిగివుంటె, ఒక చిన్న ఇంటిలో జీవిస్తున్న కూడా చాలా శాంతి సమాదానములు మరియు సామరస్యంతో జీవించే ప్రపంచాన్ని మనము సృష్టించగలము.

యేసు జన్మించిన ఆ చిన్న పట్టణం గురించి ఆలోచించండి. యేసు నజరేతులో జన్మించాడని పరిశుద్ద లెఖనాలలో చెప్పబడింది. మీ ఇల్లు ఒక నజరేతుగా ఉండగలదా? మీ కుటుంబం ఒక నజరేతు అయి ఉండగలదా? మీ వ్యక్తిగత జీవితం నజరేతుగా ఉండగలదా? మీ చర్చిని, మీ పారిష్‌ని యేసు జన్మించిన ఆ నజరేతుగా మార్చగలరా? అలా మీరు మారి జనులందరికీ ఆ శుభవార్తను ప్రకటించుడి.

తరువాత తల్లియైన మరియను గురించి ఆలోచించండి. ఒక వీధి బాలుడి గురించి నేను ఒక కథ చదివాను. అయితె గ్రేట్ సెయింట్ మదర్ థెరిసా కలకత్తాలోని చిల్డ్రన్స్ హోమ్‌లోని సిస్టర్స్ ఆఫ్ మదర్స్ ఆఫ్ ఛారిటీ వారు అ వీధి బాలుడి గురించి శ్రద్ద తీసుకుని వారు అతనికి మంచిగా స్నానంచెయిపించి, శుభ్రమైన బట్టలు దరింపజెసి, మంచి ఆహారంపెట్టి, అ బాలునికి పడుకునే స్థలం మరియు అన్నీయు ఇచ్చారు. అయితే ఆ తర్వాత అ బాలుడు పారిపోయాడు. మరెవరో వీధిలో అ బాలుడిని కనుగొని సోదరీమణులకు అప్పగించారు. మరియు వారు అతనిని మరల తిరిగి ఇంటికి తీసుకువచ్చారు మరియు తరువాత అతనికి మళ్లీ స్నానం చేయిపించి బట్టలు వెసి ఇది మీ ఇల్లు అన్నారు. ఆపై మదర్ థెరిసా తన సోదరీమణులతో ఈ అబ్బాయి మరల పారిపోతే, దయచేసి అబ్బాయిని అనుసరించండి మరియు అతను ఎక్కడికి వెళ్తున్నాడో మరియు ఏమి చేస్తున్నాడో కనుగొనండి అని చెప్పింది ? అలాగె తాను చెప్పినట్టులు, తాను మూడవసారి కూడా పారిపోయాడు అయితె సోదరీమణులు తనని అనుసరించారు వారు ఈ బాలుడిని అనుసరిస్తుండగా, తాను ఒక పెద్ద చెట్టు వెర్ల క్రిందకు వెళ్ళాడు, అక్కడ ఒక వృద్ధురాలు తాత్కాలిక రకమైన పొయ్యిపై ఆహారం వండుతుంది,. మీకు తెలుసా, వారు మూడు పెద్ద రాళ్ళు పెట్టి దానిపై ఒక కుండ ఉంచారు దానిలో బియ్యం వారికి కావల్సిన అన్నియు దానిలో బద్రపరుచుకుంటున్నారు. మరియు తాను వెళ్లి తన తల్లితో కూర్చున్నాడు. తరువాత అ సోదరీమణులు వెళ్లి, అ పిల్లవానితో 'ఇంటికి రండి' అని చెప్పారు. ఈ అబ్బాయి ఏం చెప్పాడో తెలుసా? "ఇదియె నా ఇల్లు; నా తల్లి మరియు నా ఆహారం ఇక్కడ ఉన్నది. నా తల్లిని విడచి ఎక్కడకు రానని అ బాలుడు అ సోదరీమణులకు చెప్పెను.

కావున, తల్లియైన మరియ గురించి ఆలోచించండి. ఆమె ఈ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ పిల్లవాడిని పెంచడానికి వెక్కిరింతలను, వేధింపులను మరియు అన్ని రకాల త్యాగములు చెసింది కావున ఈ సీజన్‌లో మనం కూడా తల్లియైన మరియలా కాగలమా? ఆహారం

“ఇది నా ఇల్లు, మా అమ్మ ఇక్కడ ఉంది అనేరీతిగా నా ఆహారం ఇక్కడ వున్నది అని మనం చెసిన దానిని బట్టి ఇతరులను అ రీతిగా చెప్పెలాగా మనము చెయగలమా.

మరియు ఈ కొన్ని ఆలోచనల గురించి మనం ఆలోచించాలని మరియు యేసుక్రీస్తు రాకడను అన్నిటిని సత్యముగా మరియు నిష్కపటంగా జరుపుకునే వ్యక్తులుగా మారాలని నేను ఆశిస్తున్నాను మరియు ప్రార్థిస్తున్నాను. మరియు ఒకరినొకరు ప్రేమించుము. ఒకరినొకరు ఆలింగనం చేసుకోనుము. ఒకరినొకరు క్షమించుకొనుము. మరియు మనము యివ్వగలిగినంత దారాలముగా అన్నివిషయములలో ఇస్తూ, తద్వారా మనము ఒక కుటుంబంగా, గ్రుహముగా, సమాజంగా, సామరస్యంతో కూడిన దేశంగా, మనందరము కలిసి జీవిద్దాము, ఒకరినొకరు నిర్మించుకోనుచూ మరియు భవిష్యత్తుపై ఆశలు కల్పించుకుంటూ ముంధుకు సాగుదాము. నేను మీలో ప్రతి ఒక్కరి కోసం ప్రార్థిస్తున్నాను మరియు మీకు నా క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు. సర్వశక్తిమంతుడైన దేవుడు, మనకు రక్షకుడైన యేసును ఇచ్చినవాడు, "దేవుడు లోకాన్ని ఎంతగానో ప్రేమించాడు, కావున తన కుమారున్ని ఇచ్చాడు" అని చెప్పాడు. ఆ ఈ యేసును ఈ సీజన్ లో మరియు నూతన సంవత్సరంలో మీ జీవితములలో ఆలింగనము చెసికొని ఆనంద సంతోసములతో సమాదానముగా ముందుకు సాగుదురు గాక ఆమెన్. ✠

పరిశుద్ధ చర్చి సేవలో,

క్రీస్తునందు, మీ ఆత్మీయ తండ్రి,

తేది: 5 డిసెంబర్ 2024



స్థలం: వరల్డ్ చర్చ్ హెడ్క్వార్టర్స్

**మోరన్ మోర్ సామ్యెల్ థియోఫిలస్**
**మెట్రోపాలిటన్**

ముఖ్యగమనిక: దయచేసి ఈ పత్రికను విశ్వాసుల ప్రోత్సాహము కోరకై ప్రతి పారిష్‌లలో చదివివినిపించగరు.